నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

తహసీల్దార్‌కు వినతి



మహమ్మదాబాద్ : గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్లో పాల్గొన్న సిబ్బందికి పూర్తి వేతనాలు చెల్లించాలని మండలంలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుధవారం తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎల్ ఓగా, నోడల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు గౌరవ వేతనం రూ.1500 చొప్పున ఇవ్వడం జరిగిందరిచ మిగతా జిల్లాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రూ.3000 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తమకు కూడా గౌరవ వేతనం రూ. 3000 రూపాయలు ఇప్పించాలని తహసీ ల్దార్‌కు అందించిన వినతిలో వివరిం చారు. ఈ కార్యక్రమంలో హాజీ, రాఘవేందర్ , చెన్నకేశవులు, సుభద్ర, అలివేలు, ఉమాదేవి, వెంకటమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్



రాజాపూర్ : మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలోని అంగన్వాడీ సెంటర్లో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ కొర్ర జ్యోతి, రాఘవపూర్ అంగన్వాడీ టీచర్ పెద్దింటి జ్యోతి, ఆశావర్కర్ గుళ్ల జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు కూరగాయలు, ఆకుకూరలు గుడ్లు , డ్రై ఫ్రూట్స్ ఉలవలు, పెబ్బర్లు, కందులు, వంటి అధిక పోషకాలున్న పదార్థాలను తీసుకోవాలన్నారు. దీంతో పిల్లలకు కావాల్సిన అన్ని విటమిన్స్ పుష్కలంగా దొరుకుతాయన్నారు. పుట్టబోయే పిల్లలు శక్తివంతంగా, దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, రిపోర్టర్ చందర్, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

హస్తం హవా..

- బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..
- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక
- ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచేందుకు కాంగ్రెస్ వ్యూహం
- డీలా పడ్డ బీఆర్‌ఎస్
- ప్రజలకు సమస్యలను వదలిన బీజేపీ
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ... ప్రతికూల పలితాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పాలమూరులో రాజకీయ పార్టీగా ఓ వెలుగు వెలిగిన బీఆర్‌ఎస్ శాసన సభ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది. ఉమ్మడి జిల్లాల్లో 14 అసెంబ్లీ సీట్లకు గాను కేవలం అలంపూర్, గద్వాల రెండు స్థానాలలోనే గెలిచింది. 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పుడు అదే దూకుడుతో ఒక ఎమ్మెల్సీ, రెండు పార్లమెంటు స్థానాలలో.. విజయం సాధించాలనే తపనలో పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. పార్లమెంటు ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడిన తర్వాత బీఆర్‌ఎస్ నుంచి ముఖ్యమైన నాయకులు ఆపార్టీని వీడటంతో పార్టీ మరింత కష్టాలోకి నెట్టబడింది. ఎన్నికల్లో గెలుపు ఏమోకాని నాయకులను కాపాడుకోవడమే వారికి ఒక సవాల్‌గా మారింది. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రధాన పార్టీల నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. నియోజకవర్గాల వారీగా సమీక్షలు విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించి కార్యకర్తల చేత పార్టీ బలాబలాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్‌ఎస్ వైపు నాయకులు కన్నెతి అయినా చూడటం లేదు. అయితే అనేక తర్జన బర్జనల అనంతరం బీఎస్‌పీ అద్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్‌ఎస్‌లో చేరి నాగర్‌కర్నూల్ నుండి ఎంపీగా పోటీ చేస్తారనే ప్రచారం ఉంది. ఈ ఒక్కరు తప్ప బీఆర్‌ఎస్‌లో చేరికలు లేవు.... కొత్తవారు రాకపోయినా.. కనీసం పార్టీ నాయకులు, కార్యకర్తలను పార్టీ నుంచి ఇతర పార్టీలోకి పోకుండా అడ్డుకునే పనిలో పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల ఎంపీపీ మధు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయనతో పాటు పెద్దూరు ఎంపీపీ లింగం సైతం బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి వచ్చారు. గతంలో నాగర్‌కర్నూల్ మున్సపల్ కౌన్సలర్‌లు పదుల సంఖ్యలో బీఆర్‌ఎస్‌ను వీడారు. మహబూబ్‌నగర్ మున్సపాల్టిలో మేజార్టీ కౌన్సలర్‌లు కాంగ్రెస్‌లో చేరడంతో చైర్‌పర్సన్ పదవి కాంగ్రెస్ దక్కించుకుంది. తాజాగా గద్వాల మున్సిపాలిటీ చైర్మన్ కేశవ్‌తో పాటు 16 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు కాంగ్రెస్‌లో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిశత్ చైంపర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తాజా వాతావరణ పరిస్థితులు చూస్తే ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు ఒక ఎమ్మెల్సీ స్తానాన్ని కాంగ్రెస్ దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కనిపించని బీఆర్‌ఎస్ హవా..

ఉమ్మడి జిల్లాలో బీఆర్‌ఎస్ హవా ఎక్కడా కనిపించడం లేదు. మోడీ చరిస్మా పేరుతో బీజేపీ దూకుడు పెంచింది. అయినా.. ఓటు బ్యాంకు మాత్రం పెరగడం లేదు. కాంగ్రెస్ బీఆర్‌ఎస్‌కే పోటీ ఉంటంది అనే ప్రచారం జరుగుతోంది.



మూడో స్తానంలో బీజేపీ ఉంటుందనే చర్చ ఉంది. మోడీ నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయన ప్రసంగంలో ఈ జిల్లాకు ఆయన ఇచ్చిన హామీ ఒకటీ లేదు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా గురించి ఆయన ప్రసంగంలో ఎక్కడా లేదు. రైల్వే, పరిశ్రమలు, ఇలా ఏ హామీ ఇవ్వలేదు. అందుకే బీజేపీ వైపు అంతగా మొగ్గు చూపే అవకాశాలు లేవు. ఇక బీఆర్‌ఎస్ పోటీ ఇచ్చే అవకాశాలు అంతంత మాత్రమే. నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్‌ఎస్ నుంచి పోటీ పుడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ వైపు దళిత ఓటర్లు, బీఆర్‌ఎస్ ఓట్లు ఏ మేరకు మల్లుతాయో చూడాలి మరి. మహబూబ్‌నగర్‌లో తాజా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఈ నియోజకవర్గానికి ఆయన చేసిందేమి లేదని ఈసారి ఆయన గెలుపు అంత సులబం కాదనే చర్చ ఉంది. ఈ రెండు నియోజకవర్గాలతో పాటు ఎమ్మెల్సీ స్థానం సైతం కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతోంది.







కార్మికులపై దాడికి పాల్పడిన..
కౌన్సిలర్ భర్త పై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కార్మికులు పనిలో ఉండగా దాడికి పాల్పడిన కౌన్సిలర్ భర్త పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఎర్రవెల్లి తండా పిల్లల మర్రి దగ్గర ఎల్ఈడీ లైట్ల కాంటాక్ట్ కార్మికులైన మహమ్మద్ మోసిన్, చిన్న అనే కార్మికులు ఎల్ఈడీ లైట్లు వేయడానికి వెళ్లగా ఎర్రవెల్లి తండాలోని కాలనీవాసులు చాలా రోజులైంది లైట్లు వేయలేదని ప్రశ్నించారని తెలిపారు. కార్మికులు మునిసిపాలిటీ నుంచి లైట్లు వస్తే మేము వేసే వాళ్లమని చెప్పగా విషయాన్ని స్థానిక కౌన్సిలర్ కు కాలనీవాసులు ఫిర్యాదు చేయగా కౌన్సిలర్ జంగమ్మ భర్త పాపారాయుడు ఆవేశంగా వచ్చి కార్మికులను అసభ్య పదజాలంతో అశ్లీలంగా బూతు మాటలతో తిట్టి వారిపైన మోసిన్, చిన్నల పైన అకారణంగా దాడి చేసి కట్టేతో విపరీతంగా కొట్టి, వారు పారిపోవడానికి ప్రయత్నించిన వెంబడించి పట్టుకొని విపరీతంగా కొట్టారని ఆరోపించారు. బతుకు జీవుడా అంటూ అక్కడి నుంచి వారు రూరల్ పోలీస్ స్టేషన్ చేరుకున్నారని స్థానిక ఎస్సై కి దరఖాస్తు ఇచ్చి జిల్లాజనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ఈ దారుణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో జిల్లా కోశాధికారి చంద్రకాంత్, సీఐ టీయూ టౌన్ కన్వీనర్ రాజకుమార్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కమరాలి తదితరులు కార్మికులను పరామర్శించి జరిగిన ఘటనను అడి తెలుసుకున్నారు. తక్షణమే కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలని, దాడికి పాల్పడ్డ వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెండెంట్ జీవన్‌కి విజ్ఞప్తి చేశారు.

ముస్లింల సంక్షేమానికి కృషి

- యునైటెడ్ ముస్లిం అడ్వైజరీ ఫోరం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ముస్లింల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని యునైటెడ్ ముస్లిం అడ్వయిజరీ ఫోరం కన్వీనర్ గులాం గౌస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్డ్డి సహకారంతో మహబూబ్‌నగర్ పట్టణంలో ముస్లిం సంక్షేమానికి ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి పలు ప్రతిపాదనలు ఇచ్చామని, దానికి ఆయన సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో నడిబొడ్డున ఉన్న ఉర్దూఘర్ నిర్మాణం కోసం రూ.15 కోట్లు, పాతడీఈఓ కార్యాలయం సమీపంలో రూ.25 కోట్లతో అన్ని వసతులతో కూడిన షాదీఖానా, అదే విధంగా మౌలాలిగుట్ట వద్ద ముస్లిం స్మశానవాటిక కోసం 5 ఎకరాలతోపాటు స్మశానవాటికల ప్రహరీగోడల కోసం రూ.5కోట్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. తమ ఫోరంకు ఈ నెల 11వ తేదీన సీఎం కార్యాలయం నుంచి లేఖ అందినట్లు తెలిపారు. మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, కృషి చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మెటర్నిటీ ఆస్పత్రి కోసం ప్రతిపాదించామని, త్వరలో ఆ కోరిక నెరవేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫోరం కోకన్వీనర్లు మీర్ షోయబ్ అలీ, ఖాలిద్ నవీద్, ఆయా సంస్థల ప్రతినిధులు అవద్ బిన్ అహ్మద్ బాహియాల్, షేక్ సిరాజుద్దీన్, ఇస్మాయిల్, ఖాజా మైనద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ కె సీతారామారావు



కందనూలు : ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె సీతారామారావు సూచించారు. బుధవారం జిల్లాలో గల సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ కె సీతారామారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-2021, 2021 -2022 సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని ఆదేశించారు . 2023-24 సంబంధించి సీఎంఆర్ బియ్యాన్ని 30 ఏప్రిల్ 2024 లోగా ప్రభుత్వానికి అప్పజెప్పాలని లేని ఎడల రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్‌లు అందరూ తక్షణమే స్పందించి సీఎంఆర్ బియ్యాన్ని అప్పజెప్పాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి, జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్ యజమానులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలన వద్దు

- సీడబ్ల్యూసీ మెంబర్ ఎంపీ అభ్యర్థి వంశీ
- ప్రజా పాలనలో అభివృద్ధి వైపు అడుగులు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ , బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ అభివృద్ధిని పక్కన పెట్టి రాముడు పేరు చెబుతూ టీవీలలో కనిపించే పాలన మనకొద్దు అని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు పార్లమెంట్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చేరికల కమిటీ కన్వీనర్ సత్తూరు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్వాడ మండలానికి చెందిన బీజేపీ, టీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి అధ్యక్షతన చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి వస్తున్న వారందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. గత అరాచక దుర్మార్గ పాలన అంతమొందించి ప్రజా పాలన తీసుకొచ్చామని అన్నారు. మంచి నాయకుడు మీ ఎమ్మెల్యేగా ఉండడం, ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం వేగంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో టీఆర్‌ఎస్ నుంచి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ ప్రజలకు తెలువదని ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణమ్మకు రాజకీయ విలువలు తెలువయని విమర్శించారు. అనేక జెండాలు మారుస్తూ 15 కోట్లకు అమ్ముడుపోతూ దిగజారుడు రాజకీయాలు చేయడం ఆమెకి చెల్లుతుందన్నారు. తమ పార్టీ నాయకులకు ఫోన్ చేస్తూ నేను కాంగ్రెస్ పార్టీలో పనిచేశానని ఇప్పుడు నాకే మద్దతు ఇవ్వాలని ఫోన్లో తమ నాయకుల్ని అడుగుతుంటే ఇప్పటికే మేము నైతిక విజయం సాధించామని తెలిపారు. ఇక భారత ప్రధాని నరేంద్ర మోడీ రాముడి ఫోటోతో రాజకీయం తప్ప దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన దాఖలు లేవని విమర్శించారు. ఒక్క అనువాదం మండలం నుంచి పదివేల మెజార్టీ తీసుకువస్తామని చెబుతున్న నాయకుల కార్యకర్తల మాటల్లో ఎంతో ఆత్మవిశ్వాసం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివక్షకు గురైన మహబూబ్ నగర్ ను ఇకనైనా అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీజేపీతో



మాత్రమే పోటీ ఉంటుందని, బీఆర్‌ఎస్ అసలు పోటీ ఇవ్వదని, ప్రజల అవసరాలు గుర్తించి, పేదల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలనీ, టీవీలో కనిపించే మోడీ ఏ అభివృద్ధి చేయడని ఏ కార్యకర్త కు , ఏ నాయకునికి సైతం మోడీ దర్శనం దొరకదని అన్నారు. ఇక సామాన్యుడి సమస్యలు ఎలా పరిష్కరిస్తారని, ఇక అభివృద్ధి ఏమి చేస్తారని ప్రశ్నించారు . సంక్షేమం మీద ధ్యాస ఉన్న నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అందుకే మూడు నెలల కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు దిశగా ఉచిత బస్సు, 500/- లకే గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాల తోపాటు సామాన్యుడికి సంక్షేమం అందుబాటులో ఉండేందుకు 16 కార్పొరేషన్ లను ఏర్పాటు చేశారని, 30 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. అలాగే పాలమూరు యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కాలేజ్ , లా కళాశాల ఏర్పాటు కు అనుమతి ఇచ్చారని స్పష్టం చేశారు. సంగంబండ తొలగిస్తే 25 వేల ఎకరాలకు సాగునీరందుతుందని మన పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి , ఒప్పించి సంగం బండ తొలగించేందుకు కేవలం మూడు నెలల్లోనే నిధులు మంజూరు చేయించుకుని వచ్చి ఆ సంగం బండను తొలగించారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించే క్రమంలో దివిటీపల్లి గ్రామం వద్ద ఇంకో ఐటీ టవర్‌ను కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. చల్లా వంశీచంద్ రెడ్డి డిల్లీ లో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని, జాతీయ స్థాయిలో నాయకులందరితో మంచి సంబంధాలు కలిగి ఉండడంతో మన మహబూబ్ నగర్ జిల్లా కు ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయించుకుని జిల్లా అభివృద్ధి చేసుకునేందుకు ఇదే గొప్ప అవకాశం అన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తాజా మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలకు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, చేరికల కమిటి కన్వీనర్ సత్తూరు చంద్రకుమార్ గౌడ్, కో కన్వీనర్ మహ్మద్ సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఎన్ పి వెంకటేష్, హనీఫ్ అహ్మద్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సుధాకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి కృష్ణయ్య, మహబూబ్‌నగర్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహా రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్ , లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, పెద్ద విజయ్ కుమార్, నవనీత, వసంత, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి పశువుల సంత వేలం రూ.68 లక్షలు



తెలకపల్లి : మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంత బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రచ్చ కట్టపై నిర్వహించిన పశువుల సంత వేలంపాటలో సంవత్సరానికి రూ.68 లక్షల 3 వేల రెండు రూపాయలకు మండల కేంద్రానికి చెందిన మధుకర్ రెడ్డి పాట పాడి దక్కించుకున్నట్లు ఎంపీ ఓ వెంకట్ తెలిపారు. అదేవిధంగా తై బజార్ రూ.6 లక్షల 6 వేల ఒక వంద రూపాయలకు రెడ్డపాకుల సతీష్ దక్కించుకోగా, గ్రామ పంచాయతీకి సంబంధించిన దుకాణం నెలకు రూ.39 వేల రూపాయలకు అజకోలు సాయిబాబు దక్కించుకున్నట్లు తెలిపారు. పసుల సంతపేట 2000 రూపాయలకు కొమ్ము వెంకటయ్య దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ వేలంపాడదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. అభిమాన్యురెడ్డి



రాజాపూర్ : మండలంలోని కుచ్చర్కల్ గ్రామంలో చెక్కల రవికుమార్ వివాహ వేడుకల్లో అభిమాన్యురెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, యువసేన కార్యకర్తలు , బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాజాపూర్ : మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని ఈర్లపల్లి గ్రామనికి చెందిన చొక్కంపేట నర్సింహులు కూతురు చందన వివాహానికి రూ.10,000/-లు బీఆర్‌ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు, కో ఆప్షన్ నారాయణ గౌడ్, మాజీ ఏఎంసీ డొరెక్టర్ బోయ శ్రీశైలం, బాల చెన్నయ్య, గోపాల్, చెన్నయ్య చెన్నకేశవులు గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతంలో నాయకులు

రాజాపూర్ : మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు నివాసంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతానికి డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, వారి కుటుంబానికి ఎల్లవేళలా భగవంతుడి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, శ్రీను నాయక్,శేఖర్,రిపోర్టర్ గణేష్, నరసింహ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తిమోతి వర్ధంతి

నవతెలంగాణ-ఆత్మకూర్



అమరచింతలో బుధవారం తిమోతి 5వ వర్ధంతిని దుంపాయి కుంట ప్లాట్ల దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జిల్లా నాయకులు బీ.వెంకటేష్, ఎస్.రాజు, అజయ్, బుచ్చన్న, రాఘవేంద్రలు మాట్లాడుతూ బీఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా వామ పక్ష వాదిగా ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తూ కమ్యూనిస్టు భావం కలిగి రిటైర్డ్ అయ్యాక ఖాళీగా ఉండకుండా ప్రజలకు తన సేవలు కొన సాగించాలని పోరాడారన్నారు. రిటైర్డ్ అయ్యి చనిపోయాయే వరకు పోరాడరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసంత, మాణిక్యమ్మ, సులోచనమ్మ మంజుల, స్నేహ, లత, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన డాక్టర్ మల్లు రవికి గుర్తించిన అధిష్టానం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మొసలి దామోదర్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలు మల్లు రవిని కలిసి బొకే, అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్‌కర్నూల్ లో మిమ్మల్ని ఎంపీగా గెలిపించుకునేందుకు అహర్నిశలు కష్టపడతామని తెలిపారు.

ఎన్నికలలో ప్రలోభాలను అరికట్టేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్
- మద్యం నగదు మాదకద్రవాల రవాణా జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలి
- అవాస్తవాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ పోలీసు వాణిజ్య పన్నుల ఆబ్కారి ఆదాయపన్నుల ఇంటలిజెన్స్ బ్యాంకు శాఖల అధికారులతో ఎన్‌ఫోర్స్‌మెంట్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలన్నారు. ఒక్కో శాఖ పరంగా చేయాల్సిన పనులు వివిధ శాఖల మధ్య సమన్వయంపై ఆయన దిశా, నిర్దేశం చేశారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు పసికట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రలోభాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై శాఖల వారీగా ఆయన ఆరా తీశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యం లో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎక్కడ మద్యం నగదు, మాదకద్ర వ్యాల అక్రమ రవాణా జరగకుండా పటిష్టనిగా ఉంచాలని బెల్టు షాపులు, సారా దుకాణాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోనే చెక్‌పోస్ట్‌ల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. తప్పుడు సమాచారాన్ని ఫేక్ న్యూస్‌ను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ తదితర టీములు అన్ని అప్రమత్తంగా ఉండి తనిఖీలు నిర్వహించాలన్నారు. చెక్‌పోస్ట్‌లలో సీజ్ చేసిన వివరాలను ప్రతిరోజు పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఐటీ వాణిజ్య పనులు ట్రెజరీ అన్ని విభాగాల అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. బ్యాంకులలో జరిగే లావాదేవిలపై గట్టిగా పెట్టాలని అనుమానిత లావాదేవీలు, రూ.10లక్షలకు మించిన లావాదేవీలపై నిఘా ఉంచాలని బ్యాంకర్లకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీల సమాచారా న్ని ఐటి శాఖకు అందించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎం నగేష్ ,డీఎస్పి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ పద్మావతి, డీటీఓ, ఐటీ, పోస్టల్ అబ్కారీ, వాణిజ, పన్నుల శాఖల అధికారులు పాల్గొన్నారు.





వాహనాల వేలం ద్వారా పోలీస్ శాఖకు రూ.3లక్షల 60వేలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 73 మోటార్ సైకిల్, 5 ఆటోలు మొత్తం 78 వాహనాలపై ఆర్మూర్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నాగవరం నందు ప్రాపర్టీ కింద పరిగణించిన వాహనాలను వేలంపాట వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి మాట్లాడుతూ అన్నోన్ ప్రాపర్టీ కింద ఈ వాహనాలను స్వాధీనం చేసుకున్నారన్నారు. గతంలో వీటికి సంబంధించిన పత్రాలను తీసుకొని మీ వాహనాలను తీసుకెళ్లండని తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ కూడా రాకపోవడంతో వీటిని అన్నోన్ ప్రాక్టీగా పరిగణించి బహిరంగ వేయడానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు వేలంపాట వేశామన్నారు. ఈ వేలం పాటలు 23మంది పాల్గొని డబ్బులు చెల్లించి వాహనాలను తీసుకెళ్లారని ఇట్టి వేలం పాటలు ప్రభుత్వానికి రూ.3లక్షల 60వేల ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలు జమ చేస్తామని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ జై వెంకటేశ్వరరావు, వనపర్తి టౌన్ సీఐ నాగభూషణం, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలకు దరఖాస్తు చేసుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ - ఆత్మకూరు



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారా సభలు, సమావేశా లు ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాల్సి ఉంటుందని అని ఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలుల్లోకి వచ్చిందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు తప్ప నిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు. కనీసం 48గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికీ అనుమతి ఉంటుందని రాత్రి 10 నుండి, ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్‌లు వినియోగించడానికి వీలులేదన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వాఖ్యా లు చెయ్యడం నీసేద్దామని, ఓటర్లను ప్రలోబాలకు గురిచేయ్యటం, బెదిరిపులకు పాలుపడడం, తప్పుడు ప్రచారాలు చెయ్యటం, సోషల్ మీడియా అనగా వాట్సా ప్, ఫేస్‌బుక్ ఇతర సాధనాలలో తప్పు డు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యాప్తి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు. ఆలయాలు, మసీదులు, చర్చి లు ప్రార్థన పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో ప్రచారం చేయ్యారాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియ మావలి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికల నియమాలపై పిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున, రాజకీయ పార్టీలకు చెందిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్టాండ్, పెట్రోల్ బంక్, ప్రజలు ఉండే పరిసరాల్లో, పూర్తి స్థాయి లో తొలగించాలన్నారు. అలాగే ప్రతి వ్యక్తి దగ్గర రూ.50వేలకు మించి ఎక్కువ ఉంటే తగిన ఆధారాలు చూపాలని, లేదంటే అట్టి డబ్బులు సీజ్ చేస్తామని ఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ నరేందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంగన్వాడీ టీచర్‌ను ఆదుకోవాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో డీడబ్ల్యూఓకు వినతిపత్రం

నవ తెలంగాణ - వనపర్తి రూరల్



రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంగన్వాడీ టీచర్‌ను ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం డీడబ్ల్యూఓ లక్ష్మీబాయిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షయ కార్యదర్శులు మండల రాజు, పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పాన్‌గల్ మండలం అన్నారం సెక్టార్ శాగాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ అలివేల మంగళవారం పోషణ పక్వాడ్ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంలో ద్విచక్ర వాహనం నుంచి కిందపడి గాయాలతో హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని అధికారుల ఒత్తిడి కారణం చేతనె ఈ విధంగా జరిగిందని అధికారులు ఆన్‌లైన్ ఫ్యామిలీ సర్వే చేయమని ఒత్తిడి చేయడం వల్ల సర్వే నిర్వహించి కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంలో అన్నారం సెక్టార్ వద్ద నిర్వహిస్తున్న పోషణ కార్యక్రమానికి హాజరవు తున్న సందర్భంలో అలివేల ప్రమాదవశాత్తు కింద పడి తలకు బలమైన గాయమయ్యిందని ఈమె కుటుంబాన్ని ఆదుకోవాలని అంగన్వాడీ ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా అలివేల కుటుంబాన్ని ఆదుకోవాలని వారు వినతిపత్రంలో కేరారు. కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి సూర్య వంశం రాము, తెలంగాణ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ కోశాధికారి రాధా, ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా నాయకురాలు జ్యోతి, శారద, గోవిందమ్మ, సుగుణ బాయ్, సుమతి, అలివేల, వెంకటేశ్వరమ్మ, నిర్మల, రాధా, పద్మ, కృష్ణవేణి, అంగన్వాడీలుపాల్గొన్నారు.

ఎం.వి.రామన్ పాఠశాలకు ఇంటర్నేషనల్ రికార్డు అవార్డు

నవతెలంగాణ - ఆత్మకూర్



ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డును సాధించిన ఎం.వి.రామన్ పాఠశాల విద్యార్థులు బుధవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాలలో జరుగుతున్న 35 వసంతాల ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సబ్జెక్టు ఎక్స్పో కార్యక్రమం ఉదయం 9గంటలకు నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థుల రూపొందించిన వివిధ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇట్టి విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు చేసిన మొత్తం ప్రదర్శనలు 650 కావడం చేత తక్కువ సమయంలో ఎక్కువ విజ్ఞాన ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకోవడం వల్ల ఈ విజ్ఞాన ప్రదర్శన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డుకు సెలెక్ట్ అయ్యి బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్, పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్‌కి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో-ఆర్డినేటర్ బింగి నరేంద్ర చేతుల మీదుగా విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో ఇట్టి రికార్డును అందించజేశారు. సాయంత్రం 6గంటల నుండి 9గంటల వరకు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి సాంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థులు వివిధ నృత్యాలతో, ఏకపాత్రాభినయలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆత్మకూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని వీరు విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను, వారి నైపుణ్యాలను చూసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్, పాఠశాల ప్రిన్సి పల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మా విద్యార్థులు తయా రు చేసిన ఇట్టి ప్రదర్శన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపికై ఈరోజు ఈ రికార్డును ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో-ఆర్డినేటర్ బింగి నరేంద్ర చేతులు మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన ఫలితానికి లభించిన ఈ అవార్డును విద్యార్థులకు వారికి సహకరించిన ఉపాధ్యాయులకు అంకితం చేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం కమిటీ చైర్మన్ శ్యాంమోహన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డితో సమావేశమైన రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘ అధ్యక్షులు గౌరీ సతీష్, ఉపాధ్యక్షులు సురగౌని శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ పాపి రెడ్డితో కలిసి గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం కమిటీ చైర్మన్ శ్యాంమోహన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలలకు ఫైర్ సేఫ్టీ నిబంధనపై పునరాలోచన చేయాలన్నారు.

కళాశాలలో ఉచిత అడ్మిషన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతూ పది అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో అడ్మిషన్ టైంలో ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులకు విధిస్తున్న వివిధ రకాల ఫీజులను తొలగించాలని కోరారు.

మహిళల హక్కులను కాల రాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఐద్వా మహిళా సంఘం

జిల్లా సహాయ కార్యదర్శి సాయినీల

నవ తెలంగాణ - పానగల్



మహిళ హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తుందని ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయినీల అన్నారు. పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లి తండాలో ఐద్వా మహిళా సంఘం సభ్య త్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభ్యత్వం కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు మహిళ హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో మహిళ హక్కులను కాల రాసిందని వారు విమర్శిం చారు. మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహిస్తున్నారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర కీలకమైందన్నారు. మల్లు స్వరాజ్యం ఆశయాల సాధన కోసం ప్రతి మహిళా పని చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు చిట్టెమ్మ, ఎస్.భారతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నంను కలిసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు



వనపర్తి రూరల్ : బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ హైదరాబాద్ బంజారాహి ల్స్‌లో మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయనను కలిసి సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వృత్తిని మేమే చేసు కొనే విధంగా జీవో ఇవ్వాలన్నారు. అదేవిధంగా పెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి ఇవ్వాలని కుల దోషణ విమర్శలు చేయకుండా అట్రాసిటీ యాక్ట్‌ను గవర్నమెంట్ ద్వారా అమలు చేయాలన్నారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయనను కలవడానికి వెళ్లినవారు రాష్ట్ర అడ్వైజర్ కోట్ల రామకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కోడిచెర్ల, వనపర్తి జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, మమత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామ ఎంపీటీసీ సోమిశెట్టి మంజుల శేకర్, రామాపురం గ్రామ ఎంపీటీసీ వరలక్ష్మి రామ్‌చందర్, కొల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన 11వ వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గం జూపల్లి నాయకత్వంలోనే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, గత పాలకులు అభివృద్ధినీ గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులు పెట్టారు. అందుకే జూపల్లి నాయకత్వాన్ని బలపరిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల, పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

నవ తెలంగాణ- తాడూరు



వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ మహేష్ అన్నారు. బుధవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఒక పూట బడులు ఉండటం వలన విద్యార్థులు ఈతకు వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా బైకులు ఇచ్చి రోడ్లపైకి పంపకూడదని, ఎండలు ఎక్కువగా ఉండటం వలన వడదెబ్బకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలపై వేసవికాలంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు.

చెట్టు చెట్టుకు నీరు..



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామ పరిధిలో ఉన్న హరితహారం మొక్కలకు బుధవారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బంది ట్రాక్టర్ నీటి ట్యాంకర్ తో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీరు అందిస్తూ చెట్టు ఎదుగుదల, ఎండ తీవ్రతను నుండి కాపాడుకోవడానికి ప్రతి చెట్టుకు నీరు అందిస్తూ విధులలో నిమగ్నమై బాధ్యతాయుతంగా గ్రామపంచాయతీ సిబ్బంది స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సూచన మేరకు చెట్లకు నీరు అందిస్తూ ఉన్నారు.

పోషణ పక్వాడ.. పోషణ మాసం



నవతెలంగాణ- తాడూరు

పోషణ పక్వాడ కార్యక్రమాన్ని తాడూరు మండల పరిధిలోని యాదిరెడ్డి పల్లి అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సువర్ణ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం పోషణ మాసం మార్చి 9 నుంచి 23 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గర్భవతులు బాలింతలు 0 నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు గర్భిణీలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా న్యూట్రిషన్ హెల్త్ డే సందర్భంగా విద్యార్థి పిల్లలను బరువులు తీసి తల్లిదండ్రులకు తెలియజేయడం ఆరోగ్య సూత్రాలు పాటిస్తున్నట్టు తల్లిపాలు ఆకుకూరలు శుభ్రతతో పాటించాలని బాలింతలకు గర్భవతులకు పిల్లలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు శారద, శిరీష, సుమలత, మాధవి, విశ్వ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఓ ఆదేశాల మేరకు పంపిణీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండలం పరిధిలోని లతీపూర్, వెల్టూర్, తిప్పాపూర్, తిప్పాపూర్ తండా, అయ్యవారిపల్లి, అయ్యవారిపల్లి తండా గ్రామాలలో బుధవారం చేరుకొని సహాయక పోలింగ్ స్టేషన్లను సృష్టించిన ఓటర్లకు ఓటర్ సమాచార లేఖలను పంపిణీ చేయడానికి ప్రారంభించినట్లు, మండలంలో మొత్తం 12 సహాయక పోలింగ్ కేంద్రాలు సృష్టించబడ్డాయని, 3830మంది ఉన్నచోట ఈ కార్యాలయానికి ఇన్టిమేషన్ లేఖలు అందుతాయని మండల రెవెన్యూ తహసిల్దార్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెం ట్ ఆదిత్య, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని పోలీస్ వెహికిల్స్‌కి ఇన్‌స్పెక్షన్



నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లాలో ఉన్న పోలీస్ వెహికిల్స్‌కి ఎస్పీ ఆఫీస్ ముందు ఇన్‌స్పెక్షన్ నిర్వహించి వాహనాలు నడిపే డ్రైవర్లకు ఏ విధంగా వెహికల్‌ని నడిపి ఎలా మెయింటైన్ చేసుకోవాలి. అలాగే ఎలక్షన్ ఉన్నాయి కావున వెహికల్‌నీ అనునిత్యం పరిశీలనలో ఉండే విధంగా ఎలాంటి ప్రాబ్లమ్ వచ్చిన అప్పటికప్పుడే క్లియర్ చేసుకోవాలన్నారు. అలాగే డ్రైవర్ చేయాల్సిన, చేయకూడని పనులని వివరించారు. జిల్లాలో ఉన్న పోలీస్ డ్రైవర్లందరికీ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దిశ నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భరత్, డీఎస్పీ ఏఆర్ నరసింహ చారి, రాఘవరావు, పి.జగన్, గౌస్, పాషా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ - తిమ్మాజిపేట



నాగర్‌కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కే.సురేష్ బుధవారం తిమ్మాజీపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఇప్పల పల్లి, రాళ్లచెరువు తాండ, ఆవంచ, బుద్ధసముద్రం, నేరేళ్లపల్లి, మారేపల్లి, ఎదిరేపల్లి, మరికల్, గుమ్మకొండ, బావాజీపల్లి, కోడుపర్తి గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించి కనీస వసతులపై ఆరా తీశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఓటర్ నమోదు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ జెకె.మోహన్, రెవెన్యూ ఆర్ఐ పవన్ కుమార్, మురళి, రవి, ఉన్నారు.

విలువలకు తిలోదకాలు.. సిద్ధాంతాలు కనుమరుగు

- రంగులు మార్చుతున్న రాజకీయ నాయకులు
- అధికారం కోసం ఎంతకైనా దిగజారుతున్నారు
- అధికార పార్టీ లేకపోతే బతకలేని పరిస్థితి
- జిల్లాలో ఉపందుకున్న ఫిరాయింపులు



నవతెలంగాణ -కల్వకుర్తి

ఒకప్పుడు అధికారం కోల్పోతే ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగి ప్రజల పక్షాన పోరాడిన ఎంతోమంది నాయకులను చూశాం. నేడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. అధికారం లేకపోతే బతకలేని స్థితిలో కొంతమంది నాయకులు ఉన్నారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి రాత్రికి రాత్రి పార్టీ మార్చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పొగిడిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరి వారి పాట పాడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫిరాయింపుల పర్వం మొదలైంది. ఇప్పటికే అనేకమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో చేరారు. అధికార పార్టీలో లేకపోతే బతకలేని పరిస్థితిలో కొంతమంది నాయకులు ఉన్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదేళ్లపాటు అధికారం అనుభవించిన నాయకులు అధికారం పోయి మూడు నెలలు గడవక ముందే ఆ పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో చేరుతున్నారు. ఏ నాయకునికి రాజకీయ సిద్ధాంతం అంటూ లేకపోవడం వల్ల డబ్బు సంపాదనే ధ్యేయంగా పార్టీలు మార్చుతున్నారని ఆరోపణలున్నాయి. జిల్లా వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీలు, సిట్టింగ్ ఎంపీలు సైతం తమ రాజకీయ అవసరాల కోసం గెలుపొందిన పార్టీలను పక్కనపెట్టి ఇతర పార్టీలలో చేరుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాయకులు సైతం పార్టీ ఫిరాయింపులను యథేచ్ఛగా ప్రోత్సహిస్తున్నారు. దీంతో పార్టీలు మారడం షరా మామూలుగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహానుభావులు రాజకీయ విలువలు, నమ్మిన సిద్ధాంతం కోసం జీవితం ఉన్నంత వరకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు అలాంటివారు భూతద్దం పెట్టి వెతికిన కనిపించడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత దేశవ్యాప్తంగా రాజకీయ ఫిరాయింపులకు తెర లేపేడనేది జగమెరిగిన సత్యం. పార్టీ మారిన వెంటనే నాయకులకు ఎంపి టిక్కెట్లు ఇచ్చే పరిస్థితి ప్రస్తుతం మన కళ్ళ ముందు కనిపిస్తుంది. పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో రాజకీయం అంటేనే రోత పుట్టే విధంగా ఉంటుంది.

- స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తారాస్థాయికి చేరిన ఫిరాయింపులు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఫిరాయింపులు తారాస్థాయికి చేరాయి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు లక్షల్లో డబ్బులు ఆఫర్ చేస్తూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కి చెందిన పలువురు జెడ్పీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

- బేజారవుతున్న బీఆర్ఎస్ నాయకులు..

మొన్నటి వరకు అధికారం అనుభవించి అధికారం కోల్పోయిన వెంటనే ఒకరి వెంట ఒకరు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఆ పార్టీ ముఖ్య నాయకులు బేజారవుతున్నారు. పార్టీ మారకుండా ఉండేందుకు నాయకులతో మాట్లాడి బుజ్జగింపు చేసినప్పటికీ వారు వెళ్లిపోయిన తర్వాత శర మామూలు అంటున్నారు. దీంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. నాయకులందరూ వెళ్ళిపోతే మా రాజకీయ భవిష్యత్తు ఏమిటి అనే ఆందోళనలో కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. అచ్చంపేట, షాద్‌నగర్, కొల్లాపూర్, గద్వాల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి తదితర నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశం ఉందని అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు.

పట్టణ పకృతి వనంలో ఎండిపోతున్న మొక్కలు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

హరితహారం పేరుతో ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. నర్సరీల నిర్వహణ మొక్కలు నాటుట వాటి సంరక్షణ నీరు సరఫరా ఇలా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల పట్టణంలోని పకృతి వనాలు నిర్వీర్యమవుతున్నాయి. ఇప్పటికే వేసవి ప్రభావం మొక్కలపైన తీవ్రంగా చూపుతుంది. పట్టణంలోని 20 వార్డులు ఉన్నాయి. వివిధ కాలనీలలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. లక్షల రూపాయల ఖర్చు చేసి మొక్కలు నాటారు వాటి సంరక్షణ మర్చిపోవడంతో ఎండకు మొక్కలు ఎండిపోతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు ఆదాయంపై చూపే శ్రద్ధ పరిపాలన విధానంపై చూపడం లేదా అనేది విమర్శలు బలంగా ఉన్నాయి. కొత్తగా వచ్చిన కమిషనర్ ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కానీ పట్టణ పకృతి వనాలు నిర్వహణపై నిర్లక్ష్యం చెబుతున్నారని కాలనీల





ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓడిపోవడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం వల్ల కొందరు కౌన్సిలర్లు కాలనీ నా సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. అందులో భాగంగానే రెండోవాడు కౌన్సిలర్ పట్టణ పకృతి వనాల నిర్వహణ గురించి, కాలనీ సమస్యల గురించి పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. రెండవ వార్డులో ఏర్పాటు చేసిన పట్టణ పకృతి వనంలో మొక్కలు ఎండిపోతున్నాయి. ఎంతో పచ్చగా ఉన్న మొక్కలు నీరు పోయకపోవడం వల్ల ఎండిపోతుండడంతో కాలనీ ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పట్టించుకోని పట్టణ పకృతి వనాల మొక్కలకు నీరు సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



మంత్రితో కొల్లాపూర్ బార్ కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

బార్ కౌన్సిల్ సభ్యుల ఆహ్వానం మేరకు కొల్లాపూర్ కోర్టులో బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో బార్ కౌన్సిల్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పలు సమస్యలు మంత్రికి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కోర్ట్ భవనానికి మరమ్మత్తులు చేయాలని వారిని కోరారు. వారి ఆహ్వానం మేరకు సమావేశానికి విచ్చేసిన మంత్రి జూపల్లిని బార్ కౌన్సిల్ సభ్యులు శాలువాతో సన్మానించి, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కాల్వ మట్టి స్వాహా..



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండలంలోని తాడూరు గ్రామ పరిధిలో ఎక్స్టెన్షన్ కెనాల్ కాలువ పొడగింపు తవ్వకాలు జరిగిన కాలువ పనుల మట్టి ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని వ్యవసాయ పొలంలోకి లెవలింగ్, గృహ నిర్మాణాల కొరకు మట్టిని తరలిస్తూ మట్టిని అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. నవతెలంగాణ చరవాణిలో కెనాల్ ఎక్స్టెన్షన్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి పరమేశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా కాల్వ తవ్వకాలు జరిపే భూమి యజమాని రైతులు వ్యవసాయ పొలాలకు తక్కువ మోతాదులో మట్టిని తీసుకెళ్లడం వల్లన ఎలాంటి అభ్యంతరాలు ఉండవు కాకపోతే పరిమితికి మించి ఇష్టానుసారంగా పెద్ద మొత్తాన తరలించి దిగువన ఉన్న మట్టిని తరలిస్తే ముందస్తు రోజులలో నీటి ప్రవాహానికి కాలువలు గండి పడితే మట్టి వేయడానికి కనీసం మట్టి దొరకకుండా ఇబ్బందులు తలెత్తుతాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి ఇంటి నిర్మాణాలకు, కమర్షియల్‌గా ప్రవేట్ వ్యక్తులకు అమ్మకాలు జరిపితే చర్యలు ఉంటాయని, కాల్వ ప్రాంతానికి చేరుకొని మట్టి తరలింపు నిలుపుదల చేస్తామని వారు తెలిపారు. అక్రమంగా మట్టి తరలించకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీసులకు కూడా బాధ్యత ఉందని రైతులు తమకు సహకరించాలని కోరారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని మాంకాలమ్మ మిట్ట దగ్గర బుధవారం ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఆరు వారాల పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు కష్టించి పని చేసిన తమ రెక్కల కష్టాన్ని ఇవ్వకపోవడమనేది దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం భారత్ వెలుగుతుందని గొప్పలు చెప్పడం కాదు క్రింది స్థాయిలో ఉన్న ఉపాధి హామీ కూలీలకు డబ్బులు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వానికి కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ల పూర్తి కావస్తున్న రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. 2014లో బీజేపీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని



చెప్పిన మాట నిలబెట్టుకోలేదు. నిరుద్యోగం పెరిగిపోయి గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిపోయింది. పారిశ్రామికవేతల కార్పొరేట్ సంస్థల లాభాలు పెంచేందుకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నమ్మ, రవణమ్మ, ఎల్లయ్య, గిరి, మంగమ్మ, పుల్లయ్య కిష్టయ్య, లక్ష్మి, రాజు, రజిత, ఎల్లమ్మ, శశికళ, బత్తిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'మల్లు రవి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సీటు దక్కడం హర్షనీయం'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఎన్నో అవమానాలను భరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నిరంతరం కృషి చేసిన డాక్టర్ మల్లు రవికి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సీటును ఇవ్వడం హర్షనీయమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘాల అధ్యక్షులు మారేడు ఈశ్వర్ అన్నారు. బుధవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లు రవి పేరును కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధిష్టానం దగ్గర తన పేరును ఖరారు చేసుకొని మొట్టమొదటి సారిగా హైదరాబాద్-శంషాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న డాక్టర్ మల్లు రవిని సాదరంగా స్వాగతం పలుకుతూ పూలమాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం తమ వంతు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆయన వెంట వల్లబు రెడ్డి నాగర్‌కర్నూల్ మార్కెట్ మాజీ చైర్మన్, కోడేరు మండల్ మాజీ వైస్ ఎంపీపీ భయ్యా వెంకటస్వామి, రమేష్ రెడ్డి, జడ్చర్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సంజయ్ వనపర్తి ఉన్నారు.

తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీడబ్ల్యూసీ సమావేశంలో మల్లురవికి నాగర్‌కర్నూల్ పార్లమెంటు టికెట్ కేటాయించడంతో తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర టపాకాయలు పేల్చి సీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున కార్గేకు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్మాన్, శ్రీనివాస్, బహదూర్, దేవ, స్వామి, ఎండి.రావుఫ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చెవ్వ మాధవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరుణ్, నాయకులు తిరుపతి రెడ్డి, మనోహర్, శ్రీను, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



నేడు తైబజార్ వేలం పాటలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 11గంటల నుంచి తైబజార్, పశువుల, మేకల, గొర్రెల సంత వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగశేషు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలలో పాల్గొను వ్యక్తులు తిరిగిరాని రుసుము తైబజార్‌కు రూ.30 వేలు, పశువులు, మేకలు, గొర్రెలకు రూ.20వేలు రుసుము చెల్లించి దరఖాస్తు తీసుకోవాలని వారు కోరారు. ఆసక్తి గలవారు వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9492356256, 851208013 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగలరని వారు కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-తెలకపల్లి

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు వెనక కంపచెట్లలో గుర్తుతెలియని వ్యక్తి(దాదాపు45ఏండ్లు) మృతి చెందినట్లు బుధవారం స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం 3 రోజుల క్రితం మరణించినట్లు తెలుస్తుందని మృతదేహం కుళ్ళిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. 8712657715 ఎస్సై తెలకపల్లి, 8812657711 సీఐ నాగర్‌కర్నూల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



రైతులు, కూలీలను ఆప్యాయంగా పలుకరించిన మంత్రి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణ శివారులో బుధవారం ఉదయం నడకలో భాగంగా దారి మధ్యలో ఆగి వేరుశనగ రైతులు, వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలకరించారు. వేరుశనగ పంట దిగుబడి, మద్దతు ధర, కూలీ రేట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. కొల్లాపూర్ పట్టణంలోని తమ కాలనీలో నల్లా నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని, కొన్ని రోజులుగా నీరు రుచి, వాసన మారిపోయి వస్తుందని మంత్రికి తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి సంబంధిత అధికారులకు ఫోన్ చేశారు. నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాటర్ ట్యాంక్‌లను శుభ్రపర్చాలని ఆదేశించారు. మంత్రి స్వయం గా తమ సమస్యలను విని పరిష్కరిస్తానని తెలువడంతో రైతులు, కూలీలు సంతో షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల, పట్టణ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి



నారాయణపేటటౌన్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి అన్నారు. బుధవారం నారాయణపేట మండలం మహిళా సమాఖ్య భవనంలో మహిళా సభ్యులకు స్వీప్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సభ్యులు కృషి చేయాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు పై అవగాహన కలిగి ఓటును వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీ.ఈ.ఓ. జ్యోతి, అడిషనల్ పీ.డీ. అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై అధికారులతో సమీక్ష



నారాయణపేటటౌన్ : కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం తన చాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఈసారి వరిసాగు అంచనా, దిగు బడిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నారాయ ణపేట జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారా అని అడిగారు. జిల్లాలోని 33పెట్రోల్ పంపులలో వినియోగదారుల కోసం మూత్ర శాలలు, మరుగు దొడ్లు ఉన్నాయా లేదా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, డీఎస్ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బీ.ఎం. సంతోష్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నాగర్‌కర్నూల్ సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓటరు జాబితా ప్రకారం 243353 మంది పురుషులు, 251573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు మొత్తం 494945 మంది ఓటర్లు ఓటరు జాబితాలో ఉన్నారని తెలిపారు. 97 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మాత్రమే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. హోమ్ ఓటింగ్ సదు పాయం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు గద్వాల నియోజకవర్గంలో 303, అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గద్వాలలో 161, అలంపూర్ లో 146 ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎస్ ఎస్ టీ, వీ ఎస్ టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసి అక్రమంగా నగదు, మద్యం రవాణా చేయకుండా అరికట్టడం జరుగుతుందన్నారు. సరిహద్దు ప్రాంతాలలో అక్రమాలు జరగకుండా నివారించేందుకు గద్వాలలో మూడు చెక్ పోస్టులు, అలంపూర్ లో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు



పాల్పడే వారిపై సి - విజిల్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, వచ్చిన ఫిర్యా దులను వంద నిమిషాలలో పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఇప్పటి వరకు ఐదు ఫిర్యాదులను స్వీకరిం చినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, వివి ప్యాడ్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఎన్నికలలో భాగంగా ర్యాలీలు ఇతర కార్యక్రమాలు నిర్వహిం చుకు నేందుకు పొలిటికల్ పార్టీలు సువిధ ఆప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే రెండు రోజులలో అనుమతించడం జరుగు తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఈవీఎం లు, ఎన్నికల సిబ్బందికి రాండమైజేషన్ ద్వారా కేటా యించడం జరుగుతుందన్నారు. గత శాసనసభ ఎన్నిక లను నిర్వహించిన అనుభవంతో, పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలలో భాగంగా నామినేషన్లు కౌంటింగ్ ప్రక్రియ నాగర్ కర్నూల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యే విధంగా మీడియా ప్రతినిధులు సహకరించాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఫామ్ - 6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా కూడా పెద్ద ఎత్తున ఓటరు నమోదు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో డూప్లికేట్ ఓటర్లను గుర్తించి దాదాపుగా తొలగించడం జరిగిందని తెలియజేశారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగు తుందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కు వినియో గించుకునేందుకు ముందుకురావాలన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మొహమ్మద్ అరిఫుద్దీన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేసిన ఎస్పీ



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సరిహద్దు రాష్ట్రాల చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి వాహనానికి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం నారాయణపేట మండలంలోని జలాల్ పూర్, ఏక్లాస్ పూర్ చెక్ పోస్ట్ లను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది డ్యూటీ రోస్టర్ రిజిస్టర్‌ను, వాహనాల తనిఖీల నెంబర్లను రికార్డు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు.. ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిసమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. రూ.50వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి అప్పగించాలని సూచించారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావాల్సిన అవసరాలను ఏర్పాటు చేయాలని, వేసవి తాపానికి కూలర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండలు ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి నీళ్ళని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అడుగంటుతున్న భూగర్భజలాలు

- ఎండిపోతున్న పండ్లతోటలు..
- ఆందోళనలో రైతులు



గట్టు : భూగర్భజలాలు అడుగంటిపోవడంతో మండలాలలో చీని, బత్తాయి, మామిడి తోటలు ఎండల దాటికి తట్టుకోలేక ఎండిపోతున్నాయి. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు వేసుకున్న బోర్లలో నీరందక పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడిన పండ్ల తోటలు తమ కళ్లముందే ఎండిపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఎండలు పెరిగిపోవడంతో బోర్ల ద్వారా వచ్చే నీరు కాస్త తగ్గిపోయి డ్రిప్‌కు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది రైతులు పండ్ల తోటలను రెండు నెలలు కాపాడుకుంటే అవతల వర్షాలు కురిసి ఎలాగైనా బతుకుతాయని తాపత్రయపడుతూ ట్యాంకర్ల ద్వారా నీటిని తోటలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్యాంకర్లతో పోసిన నీళ్లు ఏమి సరిపోక పోవడంతో రైతులు చేతికొచ్చిన పంట పూర్తిగా నీళ్లు లేక కాయలు కిందికి రాలిపోతున్నాయని వాపోయారు. ఇది ఇలా ఉంటే రైతులకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొంటుందని ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

15లోగా ఓటర్లుగా నమోదు చేసుకోండి

- తహసీల్దార్ దయాకర్‌రెడ్డి

కృష్ణ : 18 సంవత్సరాలు నిండియున్న ప్రతి ఒక్కరూ వచ్చేనెల ఏప్రిల్ 15వ తేదీలోగా ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ దయాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక లేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ఓటరు జాబితాలో పేరు లేని వారు 18 సంవత్సరాలు నిండిన వారికి ప్రత్యేకంగా ఓటు నమోదు చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరణించిన వారి పేర్లు డబుల్ ఎంట్రీలు ఉన్నట్లయితే తొలగించే వెసులుబాటు ఉందని, అదేవిధంగా పోలింగ్ కేంద్రాల మార్పులకు అవకాశం కల్పించిందని, తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- సీఐ చంద్రశేఖర్

మక్తల్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ. చంద్ర శేఖర్ పేర్కొన్నారు. బుధవారం మక్తల్ టౌన్లో ఆటోలు, జీప్‌లు నడిపే డ్రైవర్లను ఉదయం మక్తల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను, జీప్ లను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఆటో, జీప్ డ్రైవర్లు పోలీసు సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డివైడర్ ధ్వంసం.. ఇబ్బందుల్లో వాహనదారులు



మక్తల్ : మక్తల్ మండలంలోని జక్లేర్ అంతరాష్ట్ర రహదారిపై పెట్రోల్ బంక్ దాటిన తర్వాత జక్లేర్ చౌరస్తా ప్రారంభ మార్గంలో గత నెల క్రితం గుర్తుతెలియని వాహనాలు డివైడర్‌ను ఢీకొని ధ్వంసమయ్యాయి. దీంతో రహదారిపై ఇరువైపులా సిమెంట్ పెడ్డలు పడి ప్రమాదకరంగా మారాయని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే అంతరాష్ట్ర రహదారి కావడంతో నిరంతరం రాత్రి , పగలు తేడా లేకుండా ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు, బస్సులు తిరుగు తుంటాయని వాహనదారులు పేర్కొంటున్నారు. దీంతో ఎప్పుడు ఎవరికి ఏ రకంగా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి దాపురించిందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. నెల రోజులైనా ఎవరూ పట్టించుకోకవడం విడ్డూరంగా ఉందని వాపోయారు. తక్షణమే నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) వారు ఈ ప్రదేశాన్ని గుర్తించి సిమెంట్ పెడ్డలను తొలగించి, డివైడర్‌ను బాగు చేసి ప్రమాదాలను నివారించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.



చలివేంద్రం ప్రారంభం

క్రిష్ణా : మండలంలోని గుడెబల్లూర్ గ్రామ పరిధిలోని టైరోడ్డు వద్ద తాయమ్మ దేవి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ ప్రారంభించారు. కమిటీ సభ్యులు ఆంజనేయులు మణికంఠ మెకానికల్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్ బాబు, జీ. గుండప్ప, తిమ్మరాజు, మణికంఠ, కాశీ, రవింద్ర, వాసు, సాయి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మక్తల్ : 1982-84 సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ప్రథమ వార్షికోత్సవ సమావేశం మంతన్గోడు గ్రామంలో జయనంద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మంతన్‌గోడులో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంను కృష్ణమూర్తి కిరణ్ డయాగ్నస్టిక్ సెంటర్ హైదరాబాద్ వారి సహాయ , సహకారాలతో నిర్వహించారు. దాదాపు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపు చైర్మన్‌గా కృష్ణయ్య గౌడ్ వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో రాజుల ఆశిరెడ్డి ,అశోక్ గౌడ్ , మారుతి గౌడ్ , బిజ్వార్ వెంకట రామారెడ్డి, రామ్ గోపాల్ , తిరుమలరావు, ఆర్ఎంపీ డాక్టర్లు చక్రధర్ , హనుమంత రెడ్డి , మక్బుల్, హుస్సేన్ వెంకటేష్ గౌడ్ ,లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి : ఎస్ఐ



మగనూర్: మండల కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో వివిధ గ్రామాల ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ అబ్దుల్ ఖాదర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు .. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన నేరెడ్గం, కొల్పూర్ గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మగానూర్ ఎస్ఐ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిర క్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామన్నారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం కల్గకుండా భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడు పనులకు భూమిపూజ

మల్దకల్ : మండలంలోని చెర్లగార్లపాడు గ్రామంలో సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ నాయకులు బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోపాల్ మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలు అన్ని అమలు చేస్తారు,అని చెప్పి ,వచ్చే ఎంపీ ఎలక్షన్స్ లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావాలని అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లిగోవర్ధన్,మల్లి కార్జున్ గౌడ్, నర్సింహులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

- పార్లమెంట్ సన్నాహక సమావేశంలో గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : ప్రజా సమస్యల పరిష్కారాలే తమ ఎజెండా అని గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఈ ప్రాంతంలో పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా నిలబడుతూ, బలమైన బహుజన వాదాన్ని వినిపిస్తూ ఈ ప్రాంత అభివృద్ధి సంక్షేమం కోసం పోరాటం చేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా పోరాటాల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.మొదటి నుంచి ఈ ప్రాంతంలో రైతుల సమస్యలతో పాటూ విద్యా, వైద్యం, అభివృద్ధి కోసమై పాలకులను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎన్నో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యకర్తలు మనోధైర్యంతో ప్రజా సమస్యల పోరాటానికి నడుం బిగించాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థులను పరిశీలించి ఎవరైతే మన ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహాయ,



సహకారాలు అందించే నిబద్ధతగల నాయకత్వానికి మద్దతు ఇద్దామని అన్నారు. కొంతమంది కొన్ని రకాల అపోహాలను సృష్టిస్తున్నారని వాటిని నమ్మాల్సిన పనిలేదని ఈ ప్రాంతంలో నిజాయితీగా పని చేస్తున్న మనలను ప్రశ్నించే హక్కు వారికీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కమిటీ నాయకులు లవన్న, పరుష రాముడు, వెంకట్రాములు, రంగస్వామి, అలంపూర్ సమన్వయకర్త నగేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, విజయ్, గట్టు మండల అధ్యక్షుడు బాల్‌రాం నాయుడు, దరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, వివిధ మండలాల నాయకులు తిమ్మప్ప, లక్ష్మన్న, ప్రేమ్ రాజ్, మునెప్ప, రాము, మల్దకల్, అడవి ఆంజనేయులు, ఇస్మాయిల్, వెంకన్న, వన్నప్ప, భీమనగౌడ్, యేసు, దస్తగిరి గౌడ్, జ్ఞానేశ్వర్, జగన్నాథ్, విజయ్, కృష్ణ, గుండన్న ఉప్పరి కృష్ణ, అంజి, గోపాల్, ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, కమిటీల నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో..

ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేత్‌రెడ్డి



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలంలోని సోంపురంలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కన్న , ఖాజా హుస్సేన్,కాశీమ్,వెంకటేష్ ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్థీవదేహానికి నివాళి..

ఉట్కూర్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దండు బాలరాజ్ తల్లి దండు భాగ్యమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. దీంతో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి భాగ్యమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.